మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి




# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

శనివారం | 18 | ఏప్రిల్ | 2026 పేజీలు : 12


# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** జిల్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఎండాడ సన్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన నిర్మించనున్న జ్యుడిషియల్ బిల్డింగ్ శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం ఎంత సేపు ఉంటుంది.. ఎంతమంది హాజరవుతారు అనే విషయాలను పక్కగా తెలుసుకొని దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని భీమిలి ఆర్డీవో, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అతిథులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.





5వ పేజీలో

## సచివాలయ కమిటీలు వేగవంతంగా పూర్తి చేయాలి

**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** సచివాలయ కమిటీలు వేగవన్నంగా పూర్తి చేయాలని వైసిపి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి వర్మాల కన్నబాబు సూచించారు.విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్



2వ పేజీలో

## సింహాచల చందనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

### భక్తుల కోసం ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక మార్గదర్శకాలు

**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి



2వ పేజీలో

## విశాఖ రైల్వే స్టేషన్‌లో 'బైక్ టాక్సీ' పికప్ పాయింట్ ప్రారంభం

## వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపితే వాహనాలను సీజ్

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్




2వ పేజీలో

**విజయనగరం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** జాతీయ రహదారిపై లారీ/ట్రక్/బస్సు డ్రైవర్లు తమ వాహనాలను అనుమతి లేని ప్రదేశాల్లో, ముఖ్యంగా ప్రధాన రహదారి మీద దాబాల వద్ద, వంతెనల సమీపంలో, మలుపులు, జంక్షన్‌ల వద్ద నిలిపివేసి ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. ఈ విధమైన నిర్లక్ష్య పూరిత చర్యల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తూ, వెనుక నుంచి వచ్చే

## మాదకద్రవ్యాల ముప్పుపై విశాఖ రేంజ్ ఐజీ సమర శంఖం

### 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక" సిద్ధం



**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో మాదకద్రవ్యాల మహమ్మారిని వేళ్లతో సహా పెకిలించి వేసేందుకు విశాఖపట్నం రేంజ్ పోలీస్ శాఖ సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. విశాఖ రేంజ్ ఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ అధ్యక్షతన



2వ పేజీలో

# జలం..జీవం" థీమ్‌తో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**ఒకటి తరువాయి**

**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ):** "జలం... జీవం" థీమ్‌తో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నీటి సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా భావించి, అన్ని శాఖలు కార్యాచరణను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల పునరుద్ధరణ, చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల శుభ్రత, గ్రేవాటర్ నిర్వహణ వ్యవస్థల విస్తరణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రజా సంస్థల్లో నీటి వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని, నీటి సంరక్షణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమ అమలు పురోగతిని ఫోటోలు, వీడియోలు, గణాంకాలతో నమోదు చేసి ూూూూ యాప్ ద్వారా సమర్పించాలని సూచించారు.

# మాదకద్రవ్యాల ముప్పుపై విశాఖ రేంజ్ ఐజీ సమర శంఖం

**ఒకటి తరువాయి** శుక్రవారం కీలక సమీక్షా సమావేశం జరిగింది. "సంకల్పం, చైతన్యం, అభ్యుదయం 2.0" అనే నినాదంతో, రాబోయే 100 రోజుల్లో మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పక్కా కార్యాచరణను ఆయన ప్రకటించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, మరియు విజయనగరం జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

**అక్రమ ఆస్తుల జప్తు – నేరగాళ్లకు ముకుతాడు**

గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులపై పోలీస్ శాఖ కొరడా ఝుళిపించింది. 11.63 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్: ఇప్పటివరకు 18 మంది నిందితులకు చెందిన సుమారు ?11.63 కోట్ల విలువైన ఆస్తులను స్తంభింపజేయడం (ఫ్రీజింగ్) జరిగింది.

కఠిన చట్టాల అమలు: గంజాయి స్మగ్లర్లపై పీఐటీ ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు 114 మందిపై ప్రతిపాదనలు పంపగా, 32 మందిని జైలుకు పంపారు. నేర నిరూపణ: గత రెండేళ్లలో (2024 జూన్ నుండి 2026 ఏప్రిల్ వరకు) 72 కేసుల్లో 129 మంది నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడేలా చేసి, పోలీస్ శాఖ తన సమర్థతను చాటుకుంది.

**అత్యాధునిక సాంకేతికతతో నిఘా**

గతంలో లాగా కేవలం తనిఖీలతోనే సరిపెట్టకుండా, ఇప్పుడు సాంకేతికతను జోడించారు. గంజాయి సాగును గుర్తించేందుకు 38 డ్రోన్లను వినియోగిస్తున్నారు. రవాణా దారులను పట్టించేందుకు ప్రత్యేకమైన యాప్‌లను వాడుతూ అడుగడుగునా నిఘా ఉంచారు.

**సామాజిక బాధ్యత – సంకల్పం 2.0**

కేవలం అరెస్టులతోనే సమస్య పరిష్కారం కాదని గుర్తించిన ఐజీ గారు, యువతలో మార్పు తెచ్చేందుకు భారీ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటివరకు 27,527 అవగాహన సదస్సులు నిర్వహించి, సుమారు 18 లక్షల మందికి అవగాహన కల్పించారు. 8,761 విద్యా సంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించారు. విద్యా సంస్థల్లో 'సంకల్ప క్లబ్‌లు', 'ఈగల్ క్లబ్‌లు' ఏర్పాటు చేసి యువతను భాగస్వాములను చేస్తున్నారు.

**100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక**

ఈ వంద రోజుల ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయనున్నారు: మొదటి దశ: ప్రజలను చైతన్యపరచడం. రెండవ దశ: అక్రమ రవాణాపై మెరుపు దాడులు. మూడవ దశ: గిరిజన ప్రాంతాల్లో గంజాయి తోటల నిర్మూలన. నాలుగవ దశ: డిజిటల్ మాధ్యమాల ద్వారా యువతకు చేరువవ్వడం. ఐదవ దశ: తీసుకున్న చర్యలను సమీక్షించి వ్యవస్థను మరింత బలోపేతం చేయడం. ఐజీ గారి సందేశం: "రక్షించడమే లక్ష్యం" "తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తాం. అదే సమయంలో గంజాయికి బానిసలైన వారిని విమర్శించకుండా, వారిని బాధితులుగా గుర్తించి పునరావాస కేంద్రాల ద్వారా తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకొస్తాం" అని ఐజీ గోపీనాథ్ జట్టి గారు పేర్కొన్నారు. ఈ 100 రోజుల కార్యక్రమం పూర్తయ్యే నాటికి 1000 గ్రామాలను "మాదకద్రవ్యాల రహిత గ్రామాలు"గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# సింహాచల చందనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

**ఒకటి తరువాయి** వారి వార్షిక చందనోత్సవం ఈ నెల 20వ తేదీన అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరిగిన సమీక్షలో ట్రాఫిక్ నిబంధనలు మరియు వాహనాల పార్కింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

**పాస్ ఉన్న వాహనాలకే కొండపైకి అనుమతి**

చందనోత్సవం రోజున కొండపైకి వాహనాల రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం 'వెహికల్ పాస్' ఉన్న వాహనాలను మాత్రమే న్యూ టోల్ గేట్ మీదుగా కొండపైకి అనుమతిస్తారు. పాస్ లేని ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది వాహనాలను సైతం అనుమతించేది లేదని, వారు కేవలం దేవస్థానం కేటాయించిన బస్సుల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు.

**టికెట్ల వారీగా పార్కింగ్ మరియు ప్రయాణ మార్గాలు**

భక్తులు తాము కొనుగోలు చేసిన టికెట్ ధర మరియు వచ్చే దిశను బట్టి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించుకోవాలి: రూ. 1000/- మరియు రూ. 1500/- టికెట్లు: హనుమంతవాక వైపు నుండి వచ్చేవారు: ఆరిలోవ, పైనాపిల్ కాలనీ మీదుగా కృష్ణాపురం 'న్యూ గోశాల' వద్దకు చేరుకుని అక్కడ వాహనాలను పార్క్ చేయాలి. అక్కడి నుండి ప్రత్యేక బస్సుల్లో కొండపైకి వెళ్లాలి. గోపాలపట్నం/వేపగుంట వైపు నుండి వచ్చేవారు: శ్రీనివాస కళ్యాణమండపం మరియు మినర్వా స్కూల్ గ్రౌండ్ వెనుక ఉన్న పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించాలి.

**రూ. 300/- మరియు ఉచిత దర్శనం:**

సొంత్యం/విజయనగరం వైపు నుండి వచ్చేవారు: అడవివరం జంక్షన్ వద్ద గల వెంకటాద్రినగర్ పార్కింగ్ ప్రదేశంలో వాహనాలను నిలిపి, బస్సు హోల్డింగ్ పాయింట్ల వద్ద బస్సు ఎక్కాలి. గోపాలపట్నం వైపు నుండి వచ్చేవారు: కార్లను శ్రీనివాస నగర్ 'పంతులుగారి తోట'లో, ఆటోలు మరియు ద్విచక్ర వాహనాలను 'మేకతోట' పార్కింగ్‌లో నిలపాలి. పెందుర్తి/వేపగుంట వైపు నుండి వచ్చేవారు: సింహపురి కాలనీ బస్ స్టాప్ లేదా ఓల్డ్ గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను ఉపయోగించుకోవాలి.

**భారీ వాహనాలపై ఆంక్షలు మరియు ప్రత్యామ్నాయ మార్గాలు**

ఉత్సవం దృష్ట్యా భారీ వాహనాలపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. సొంటియం వైపు నుండి వచ్చే భారీ వాహనాలకు 19వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 21వ తేదీ ఉదయం 5 గంటల వరకు అడవివరం వైపు ప్రవేశం లేదు. ఇవి ఆనందపురం మీదుగా మళ్లించబ డతాయి. సాధారణ ప్రయాణికులు గోపాలపట్నం నుండి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్లడానికి బదులుగా ఎన్ఏడి, తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం మీదుగా ప్రయాణించాలని సూచించారు.

**స్థానిక ప్రజలకు విన్నపం**

సింహాచలం పరిసర ప్రాంతాల ప్రజలు అత్యవసరం అయితే తప్ప వాహనాల్లో ఓల్డ్ గోశాల నుండి అడవివరం వరకు ప్రయాణించవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తమ ఆధార్ కార్డును చూపి ప్రయాణించవచ్చని తెలిపారు. భక్తులందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, సూచిక బోర్డులు మరియు గూగుల్ కో-ఆర్డినేట్స్‌ను గమనిస్తూ సురక్షితంగా స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవాలని విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు.

# వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపితే వాహనాలను సీజ్

**ఒకటి తరువాయి** వాహనాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి, అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, కొన్నిసార్లు ఈ ప్రమాదాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – ప్రజల భద్రత, రక్షణ దృష్ట్యా మరియు ట్రాఫిక్ సజావుగా సాగేందుకు డ్రైవర్లకు కొన్ని సూచనలు చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారి పై వాహనాలను నిలిపివేయకూడదు. ఇది చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా, ఇతర వాహనదారులకు ప్రమాదకరమైంది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప వాహనాలను ఆపవలసి వస్తే, రహదారి పక్కనున్న అనుమతించబడిన లే-బైలు, ట్రక్ పార్కింగ్ స్థలాలు లేదా గుర్తించిన విశ్రాంతి కేంద్రాల వద్ద మాత్రమే ఆపాలి. మలుపులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, జంక్షన్లు మరియు కనిపించే దూరం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయరాదు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాన్ని నిలిపివేయవలసి వస్తే, తప్పనిసరిగా హజార్డ్ లైట్లు ఆన్ చేసి ఉంచాలి. వాహనాలకు వెనుక భాగంలో రేడియం స్టికర్/టేప్ లను అతికించాలి. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించి, ఇతర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాలి. జాతీయ రహదారిపై రోడ్ సేఫ్టీ మొబైల్స్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ మరియు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. నిబంధనలు ఉల్లంఘించిన లారీ డ్రైవర్లు వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, అవసరమైతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అన్ని ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు, లారీ యజమానులు మరియు డ్రైవర్ సంఘాలు తమ సభ్యులకు ఈ సూచనలను తెలియజేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని ఎస్పీ కోరారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో 'బైక్ టాక్సీ' పికప్ పాయింట్ ప్రారంభం

**ఒకటి తరువాయి**

**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ):** విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వాల్తేరు డివిజన్ రైల్వే సరికొత్తగా 'బైక్ టాక్సీ' పికప్ పాయింట్‌ను అందుబాటులోకి తెచ్చింది. డీఆర్ఎం లలిత్ బోహ్రా శుక్రవారం దీనిని అధికారికంగా ప్రారంభించారు. నిరీక్షణ సమయం తగ్గించి, ప్రయాణికులకు వేగవంతమైన రవాణా అందించడమే ఈ సేవ లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. మహిళలు, వృద్ధుల భద్రత దృష్ట్యా ప్రత్యేక శిక్షణ పొందిన డ్రైవర్లను కేటాయించారు. స్టేషన్ నుండి గమ్యస్థానానికి సురక్షితంగా, త్వరగా చేరుకోవడానికి ఈ సేవ ఎంతగానో తోడ్పడుతుంది. వేలాది ప్రయాణికులు రోజువారీగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రైల్వే విభాగం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ చొరవ విశాఖ నగర ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నియోజకవర్గ ఇన్చార్జి దృష్టికి మంచినీటి, రహదారుల సమస్య



**ముంచంగిపుట్టు , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం లో నెలకొన్న రహదారులు మంచినీటి సమస్యను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి దున్ను దొర దృష్టికి మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తీసుకువెళ్లారు. అరుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఏపీఎస్ఆర్టీసీ విజనగరం జోన్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర నిర్వహించిన, ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం లో, పాల్గొని మండలం లో ఉన్న మంచినీటి, రహదారుల సమస్య ల పై ముంచిగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పార్టీ నాయకులు అందజేశారు. మండలం లో మంచి నీటి సమస్య లు అధికంగా ఉన్నాయని , మంచినీటి సమస్య కొరకు నిధులు మంజూరు చేయాలని, మండలం లో మారుమూల గ్రామాలలో రోడ్డు లేని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని దొన్ను దొర తెలిపారు. ఈ కార్యక్రమం లో మాకవరం పంచాయతీ అధ్యక్షులు కోచో కామరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి బి గోపాల్, సినిర్ నాయకులు రఘునాథ్ పడల్, మణి, ఆరు మండలల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే సర్వేపల్లి ఆశయాలు కొనసాగించండి : ప్రిన్సిపల్ బిందు మాధవి




**శ్రీకాకుళం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ భారత దేశ మొట్టమొదటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం శ్రీకాకుళం లో కళ్యాణి స్కూల్ ఆవరణంలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వేపల్లి ఆశయాలు సిద్ధాంతాలు నేటికీ భారతదేశంలో కొనసాగుతున్నాయని వాటిని బాల్యం నుంచే ఆచరించడం వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# జనగణన సర్వే ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలి : ఎమ్మార్వో, ఎం. కిషోర్ లింకన్



**అనకాపల్లి /చీడికాడ , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** జనగణన సర్వే ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని చిడికాడ తాహిసిల్దార్, ఎం .కిషోర్ లింకన్ అన్నారు. ఈనెల 15 నుంచి 17 వరకు 3రోజులు,మొదట బ్యాచ్, శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ, మే 1 నుండి 30వ వరకు జరిగే జనగణనను ప్రజలందరికీ అవగాహన కల్పించి విజయవంతం అయ్యేటట్టు శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు పని చేయాలని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి ఇల్లు కవర్ అయ్యేటట్టు ఎవరిని విడిచిపెట్టకుండా ఈ 15 రోజులు అవగాహన కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిచ్చే ఉపాధ్యాయులు,డి, శ్రీనివాసరావు, కే. ప్రసాద్ పంచాయతీ సెక్రెటరీలు సచివాలయం సిబ్బంది రెవెన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు, నివారణ పై అవగాహన జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు







**చోడవరం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 17, జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చోడవరం అగ్నిమాపక కేంద్రం అధికారి రామస్వామి ఆధ్వర్యంలో అగ్ని, గ్యాస్ ప్రమాదాలు, నివారణ పై శుక్రవారం అవగాహన కల్పించారు. పట్టణంలోని కొన్ని అపార్ట్మెంట్లలో అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలు, జాగ్రత్తలపై అపార్ట్మెంట్ల నివాసితులకు తెలియజేశారు. అగ్రిమాపక అధికారి రామస్వామి మాట్లాడుతూ అపార్ట్మెంట్లు, స్కూలు, ఆస్పత్రులు, లక్ష్మీపురం గ్యాస్ గోడౌన్ ఊరికి మూడు కులంలో ఉండాలని చెప్పి ఉన్నారుబహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిమాపక నిరోధక సిలిండర్లను ముందుగా జాగ్రత్త పరుచుకోవాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్న సమారాధన లో పాల్గొన్న గంటా



**భీమునిపట్నం,, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** భీమిలి గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారు నెల పండుగ మహోత్సవం శుక్రవారం స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అమ్మవారి చదును పట్టు వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. 13 రకాల వంటలతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. సుమారు 3 వేల మంది భక్తులు హాజరయ్యారు. అంతకు ముందు ఆలయ ఈఓ తమ్మినేని పద్మ, దాతలు యారబాల అనిల్ ప్రసాద్ దంపతులు, దేవుడమ్మ లను స్టీరింగ్ కమిటీ ఘనంగా సత్కరించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, గంటస్తంభం వద్ద ఏర్పాటు చేసిన డాన్స్ మస్తీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, శిల్లా కరుణాకర్ రెడ్డి, మారోజు సత్యప్రసాద్ (గొల్లబాబు), గాడు యస్వంత్ కుమార్, ఉసిరికల బంగారాజు (తాతాజీ), పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాల్తేరు శివారులో గుర్తు తెలియని మృతదేహం



**పాయకరావుపేట, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :**మండలంలోని పాల్తేరు గ్రామ శివారు ప్రాంతంలోని డంపింగ్ యార్డు వద్ద శుక్రవారం సుమారు 35--40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం పడిఉంది. సమాచారం అందుకున్న పాయకరావుపేట పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు బోర్లా స్థితిలో కనిపించగా క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించింది. ఎడమ చేతిపై ' మరియు "శంకు" గుర్తులతో టాటూ ఉన్నాయి. నీలి రంగు ప్యాంట్, సిమెంట్ రంగు ఫుల్ హ్యాండ్ టీ-షర్ట్ కలిగి ఉన్నాడు. పై వివరాలకు సరిపడే వ్యక్తి ఎవరైనా ఇటీవల గల్లంతైనట్లయితే లేదా గుర్తింపు గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే క్రింది నంబర్లకు సంప్రదించాలని 9440796106, 9347633643 పోలీసులు తెలిపారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన అల్లూరి సీతారామరాజు గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు



**రంపచోడవరం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డి ని అల్లూరి సీతారామరాజు గిరిజన సేవా సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి చైర్మన్‌కు ఈ సందర్భంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుతో పాటు, ఆయన అనుచరులు, గిరిజన యోధులైన గాం గంటందొర, గాం మల్లుదొర ల ప్రత్యేక జ్ఞాపికను బొజ్జిరెడ్డికి అందజేశారు. గిరిజన పోరాట పటిమను చాటిచెప్పే ఈ జ్ఞాపికను చైర్మన్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. జ్ఞాపిక అందజేత అనంతరం రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఉన్న వివిధ సమస్యలపై చైర్మన్‌తో శ్యామల వరలక్ష్మి చర్చించారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన,గిరిజన హక్కుల పరిరక్షణ మరియు సంక్షేమ పథకాల అమలు,స్థానిక ప్రాంతాల్లో ఎదురవుతున్న పలు సాంకేతిక మరియు సామాజిక ఇబ్బందులు గురించి మాట్లాడారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎస్టీ కమిషన్ చైర్మన్, గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొర్రా తిరుపతి, అలాగే అచ్యుత్, చంద్ర శేఖర్,చంటి, లోవ, మంగ పాల్గొన్నారు.

# మానసిక అస్వస్థత మహిళకు రెడ్ క్రాస్ పునర్జీవం

## - మానవత్వం చాటిన రెడ్‌క్రాస్ సిబ్బంది
## - వివరాలు వెల్లడించిన
## విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** మానసిక అస్వస్థతకు గురైన మహిళకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పునర్జీవం ప్రసాదించింది. విశాఖపట్నం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బాల సతీష్, రెడ్ క్రాస్ సిబ్బంది చొరవతో ఎస్.కోటలో గత 10 సంవత్సరాలుగా మానసిక పరిస్థితి బాగోలేక నిరాశ్రయంగా తిరుగుతున్న బెంగాల్ రాష్ట్రానికి చెందిన మహిళను రక్షించి, విశాఖ మానసిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

ఈ సందర్భంగా మహారాణిపేట రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో గురువారం సాయంత్రం విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు. ఎస్.కోటకు దగ్గరలోని బొడ్డువర గ్రామం ఊరు చివర ఒక చెట్టు పొదల్లో పాడుబడ్డ చీకటి గదిలో మహిళ ఉంటున్నట్లు స్థానికులు రెడ్‌క్రాస్ సిబ్బందికి సమాచారం అందించారని తెలిపారు. వెంటనే రెడ్‌క్రాస్ సిబ్బంది అక్కడికి పంపడం జరిగింది. ఎస్.కోట పోలీస్ , బిగ్ టీవీ చానెల్ నాయుడు, విజయనగరం రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఆమెను విశాఖపట్నంలోని మానసిక వైద్యశాలకు తరలించి వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ మహిళ పూర్తిగా కోలుకొని స్వయంగా తన వివరాలన్నీ చెప్పగలుగుతున్నారని తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బాల సతీష్ ఆమెను వివరాలన్నీ అడిగి తెలుసుకున్నారు. ఆమె పేరు “బింజరి” అని చెప్పటం జరిగింది. పశ్చిమబెంగాల్ రాష్ట్రం బిర్సాపూర్ ప్రాంతానికి చెందిన నివాసిగా చెప్పటం జరిగింది.

అక్కడ ఒక టీ దుకాణంలో పనిచేసేదని, తనకు తల్లితో పాటు సోదరీ, సోదరుడు ఉన్నట్లు ఆమె పేర్కొనడం జరిగింది. పశ్చిమ బెంగాల్లో ఆమె స్వగృహానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేసింది. తాను మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఎస్.కోట ప్రాంతానికి ఎలా చేరుకుందో తనకు తెలియదని ఆమె చెప్పింది. రెడ్ క్రాస్ సిబ్బంది మానసిక ఆసుపత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు అందించడంతో ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని ఆమె తెలిపింది విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్



మాట్లాడుతూ ప్రస్తుతం ఆమెను విశాఖ పెదవాల్తేర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ ప్రజల హోమ్‌లెస్ షెల్టర్ సెంటర్లో సిబ్బంది సంరక్షిస్తున్నారని తెలిపారు. ఎస్.కోట పోలీసులు, విశాఖ నగర పోలీస్ కమిషనర్ సహాయంతో బెంగాల్లో ఆమె స్వగ్రామం చేరేవరకు పెందుర్తిలో ఉన్న మహిళ రెడ్ క్రాస్ సొసైటీ షెల్టర్ చేర్పించి సంరక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఎటువంటి దిక్కులేని మతిస్థిమితం లేని మహిళలను, పురుషులను బాలబాలికలను పెదవాల్తేరు రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ నిరాశ్రయుల షెల్టర్ పట్టణ నిరాశ్రయుల సెంటర్ మేనేజర్ ఏ.మురళి రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది సహకారంతో మానవత్వంతో ఎంతో శ్రద్ధ తీసుకుని వారిని ఉండడానికి నివాసం,భోజనం,బట్టలు ఏర్పాటుచేసి సంరక్షిస్తున్నారని, మానసిక రోగుల ఆరోగ్యం కుదుట పడిన తర్వాత చిరునామాలు తెలుసుకొని వారిని పోలీసుల సహాయంతో కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి కేసులు నెలకు నాలుగు వరకు రెడ్ క్రాస్ సొసైటీ దృష్టికి వస్తుంటాయని తెలియజేశారు.

అలాగే అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడ ఏ సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి వెళ్లేందుకు తమకు,ఒక వాహనం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఇటువంటి వారు ఎక్కడ కనిపించినా సరే వారిని కొట్టడం చేయకుండా 9849166099, 6300494020 అనే ఫోన్ నెంబర్లకు తెలియజేలన్నారు. లేదంటే వాట్సప్ మెసేజ్, లోకేషన్, ఫోటో పెడితే తాము చూసుకుంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో పెద వాల్తేర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి గృహం ఇన్చార్జి మురళి పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో ఆపరేషన్ గరుడ

**పార్వతీపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఈగల్ ఐ జి పి ఆర్కె రవికృష్ణ జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదర్శ ల మేరకు మెడికల్ షాపులపై ఆపరేషన్ గరుడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ జి పి, కలెక్టర్ ఉత్తర్వులు మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి యస్. మాధవరెడ్డి, ఆదేశాల మేరకు, పార్వతీపురం మన్యం జిల్లా ఇంచార్జ్ డ్రగ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ , పార్వతీపురం మన్యం జిల్లా ఈగల్ టీమ్ సిబ్బంది కలిసి మెడికల్ షాప్ లో ఎన్ఆర్ఎక్ష్ డ్రగ్స్ అమ్మకాలపై తనిఖీలు చేపట్టే దిశగా ఆపరేషన్ గరుడ నిర్వహించారు. దీనిలో భాగంగా సాలూరు పట్టణంలో సప్తగిరి మెడికల్ స్టోర్ ండ శ్రీ సాయి మెడికల్ స్టోర్ పార్వతీపురం పట్టణంలో భవాని మెడికల్ స్టోర్ ండ మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్స్ లలో తనిఖీలు నిర్వహించారు. నియమాలను పాటించని మెడికల్ షాప్స్ కీ నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోబడుననీ. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ అమ్మకాలు అమ్మకూడదని, హెచ్1 రిజిస్టర్ లో అమ్మిన మందులు యొక్క వివరాలను నమోదు చేయాలని అపోడ్స్ తీసుకుని చాలామంది యువత తమ జీవితాలను కోల్పోతున్నారు కాబట్టి మెడికల్ షాప్స్ యజమానులు, ఫార్మాసిట్స్ అందరూ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఈగల్ డిపార్ట్మెంట్ వారికి సహకరించాలనీ కోరారు.

# విశాఖ జిల్లా గౌరవ కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ని కలిసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖ గౌరవ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ గారిని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ కలెక్టరేట్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు .

ఈ సందర్భంగా నియోజవర్గం సంబంధించిన పలు అంశా లను వివరించడంతో పాటు నియోజవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు .అదే విధంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా విశాఖ నగరం విచ్చేసిన కలెక్టర్‌కి శాలువా వేసి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు

# విజయవంతంగా సికిల్ సెల్ అనీమియా పై రాష్ట్ర స్థాయి చర్చా సమావేశం

**విశాఖపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునిసెఫ్ నేచర్ స్వచ్ఛంద సంస్థతో కలిసి విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లోని సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ వద్ద సికిల్ సెల్ అనీమియా పై రాష్ట్ర స్థాయి చర్చా సమావేశం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశం జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ కింద జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ మరియు సామాజిక సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన విశ్వవిద్యాలయం నిపుణులు, తిరుపతిలోని ఎస్ వి ఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, కింగ్ జార్జ్ ఆసుపత్రి వైద్య విభాగాల అధ్యాపకులు, అలాగే యునిసెఫ్ మరియు నేచర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిది యస్.వికాస్ పాల్గొన్నారు.ఈ సమావేశం ప్రధాన లక్ష్యం సికిల్ సెల్ వ్యాధిని త్వరగా గుర్తించడం, సరైన చికిత్స అందించడం, మరియు కార్యక్రమాన్ని మరింత బలంగా అమలు చేయడం పై చర్చ జరిగింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి అధికంగా ఉండటంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.యునిసెఫ్ నిర్వహించిన అవగాహన సర్వేలో కొన్ని ముఖ్య సమస్యలు బయటపడ్డాయి కొత్తగా పుట్టిన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలలో పరీక్షలు తక్కువగా ఉండటం వ్యాధి నిర్ధారణ ఆలస్యంగా జరుగడం గ్రామీణ ప్రాంతాల్లో సరైన రక్త పరీక్షా సదుపాయాలు లేకపోవడం ప్రజల్లో అవగాహన లేకపోవడం మరియు భయం, అపోహలు ఉండటం వంటివి తెలిసాయి. ప్రధాన సవాళ్లుగా రక్త పరీక్షలు అందరికీ చేరడం లేదు సరైన వైద్య సదుపాయాలు కొరత, దూర ప్రాంతాల్లో వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడం,ప్రజల్లో వ్యాధిపై అపోహలు చర్చలు జరిగాయి. చర్యలపై తీసుకోవాల్సిన అంశాలు ప్రతి గ్రామానికి రక్త





పరీక్షా సదుపాయాలు చేరేలా చేయాలి. అవసరమైన ఔషధాలు, రక్త పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలి, రక్త బ్యాంకులను బలపరచాలి. టెలీమెడిసిన్ సేవలు పెంచాలి గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రోగులకు కౌన్సెలింగ్ మరియు సహాయం అందించాలని చర్చించుకున్నారు.ప్రభుత్వం యొక్క సంకల్పం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునిసెఫ్ మరియు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేసి, సికిల్ సెల్ అనీమియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉంది. ఈ దిశగా శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రజలకు చేరువగా సేవలు అందించనుంది. ఈ కార్యక్రమంలో కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.ఐ. వాణి తో పాటు, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.డి.రాధాకృష్ణన్, మరియు గైనిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు, పీడియాట్రిక్ భాగానికి చెందిన వైద్యులు మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.బి. కిరణ్ కుమార్ మరియు ఇతర కె.జి.హెచ్. సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### గంజాయి సాగు లేదా ఉత్పత్తి చేసే వారిని గుర్తించేందుకు

# ప్రత్యేక డ్రోన్ ఆపరేషన్



**గొలుగొండ , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు, నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మరియు గొలుగొండ ఎస్సై రామారావు కలిసి గొలుగొండ మండలంలోని చీడిగుమ్మల, పాకలపాడు, పోలవరం, పుత్తడిగవరం పేట, ఎరకంపేట తదితర గ్రామాలలో గంజాయి నీ అరికట్టడానికి గాను డ్రోన్ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో గంజాయి మరియు మద్యం సేవించే వ్యక్తులు, అలాగే గంజాయి సాగు లేదా ఉత్పత్తి చేసే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రోన్ ఆపరేషన్ చేపట్టడం జరిగింది. ప్రజలు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత తప్పు దారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. గంజాయి కొనుగోలు, అమ్మకం, నిల్వ లేదా రవాణా వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరడమైనది.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్

**పార్వతీపురం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సరైన దిశలో తీర్చిదిద్దుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి ఒక వినూత్న అడుగు వేశారు. జిల్లా కలెక్టరేట్‌లో విద్యార్థు ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కెరీర్ మార్గదర్శకత్వం హెల్ప్ డెస్క్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ హెల్ప్ డెస్క్ పనితీరును, కౌన్సిల ర్లు విద్యార్థులకు అందిస్తున్న సలహాలు, సూచనలను దగ్గరుండి గమనించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు తమ తదుపరి కెరీర్ ఎంపికలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా, నిపుణుల ద్వారా సరైన మార్గదర్శకత్వం పొందేలా చూడాలని కౌన్సిలర్లను ఆదేశిం చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు సరైన నిర్ణయాలు తీసుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన పూర్తి స్థాయి సహకారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంప్రదిం చాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు : 99898 31804, 83175 94533, 80192 95425..ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ ద్వారా ఇంటర్ తర్వాత ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, వివిధ వృత్తి విద్యా కోర్సుల గురించి విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

# సచివాలయ కమిటీలు వేగవంతంగా పూర్తి చేయాలి

**ఒకటి తరువాయి** రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని త్వరితగతిన వార్డు మరియు సచివాలయ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని నాయకులుకు కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేయాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ ,మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాని ,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ లు మజ్జి శ్రీనివాసరావు , జగ్గుపల్లి సుభద్ర ,అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ , శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ ,పెట్ల ఉమాశంకర్ గణేష్ ,మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య ,శోభ హైమవతి , నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి వృదా పై విద్యార్థులకు అవగాహన



**ఎస్ ఏడి,, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** నీటిని ఆదా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థి దశ నుంచే నీటి వృథా ను అరికట్టి భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చేద్దాం అని పర్యావరణ ప్రేమికుడు విశ్రాంత ఉపాధ్యాయులు ఇంటూరి భూషణం అన్నారు. ఈ మేరకు బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నీటి వృదా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు ఉంటేనే జీవం ఉంటుంది" అనే విషయాన్ని గుర్తుంచుకొని, నీటి వృథాను నివారిద్దాం. మనం తీసుకునే చిన్న చిన్న చర్యలు భవిష్యత్తులో పెద్ద మార్పు తీసుకువస్తాయి. నీరు జీవానికి ప్రాణాధారం. భూమిపై ఉన్న ప్రతి జీవికి నీరు అత్యవసరం. అయితే, మనం రోజువారీ జీవితంలో తెలియకుండానే నీటిని వృథా చేస్తున్నాం. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లలో ట్యాపులు తెరిచి వదిలేయడం, వాహనాలు కడుగుతున్నప్పుడు ఎక్కువ నీరు వినియోగించడం, లీకేజీలు సరిచేయకపోవడం వంటి కారణాల వల్ల నీరు వృథా అవుతోంది. అవసరానికి మించి నీటిని ఉపయోగించకూడదు లీకేజీ ఉన్న ట్యాపులను వెంటనే మరమ్మతు చేయాలి. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూమి లో ఇంకు పోయే విధంగా చేయాలన్నారు. అనంతరం విద్యార్థులచే ఫ్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ సినర్జీ స్కూల్లో "పిల్లల ఆరోగ్యం - పోషకాహారం" పై అవగాహన సదస్సు




**పాయకరావుపేట, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** పట్టణంలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ వేదికగా ఐసిఎస్ఇ కిండర్ గార్టెన్ విద్యార్థుల తల్లుల కోసం శుక్రవారం నిర్వహించిన "పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల మరియు పోషకాహారం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో తల్లుల పాత్రను గుర్తు చేస్తూ ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థి, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన సమాజం పిల్లల నుండే మొదలవుతుందని వారి ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను, సరైన ఆహారపు అలవాట్లను తల్లులకు వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అన్నారు. తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు తల్లులు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దర్శనానికి ప్రముఖులు



**చింతపల్లి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాల సందర్భంగా దర్శనానికి విచ్చేసిన , పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ , కొట్టగుల్లి భాగ్య లక్ష్మిలకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వసుపులేటి వినాయక రావు, కార్యదర్శి పోతురాజు బాలయ్య, సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొనగా, జాతర సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ప్రముఖుల రాకతో ఆలయంలో సందడి మరింత పెరిగింది. దర్శనానంతరం వారు ఆలయ ప్రాధాన్యత, జాతర ఏర్పాట్లపై నిర్వాహకులతో మాట్లాడినట్లు సమాచారం. భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కూడా విచారణ చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూష దేవి, తాజా మాజీ సర్పంచ్ దురియా పుష్పలత దురియా హేమంత్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు సమన్వయం చేశారు.

# పిల్లల ఆరోగ్యంపై తల్లి దండ్రులు ప్రత్యేక దృష్టి సారించండి : ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్తేరు రాణి



**దుంబ్రిగుడ, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** పిల్లలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఎప్పుడు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తల్లి దండ్రులు వారి వారి ఆరోగ్యాల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని మండల ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్తేరు రాణి చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఇక్కడి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పిల్లల ఆరోగ్యం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహా సూచనలను అందించేందుకు వీలుగా చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య విషయాల్లో అందించే ఆహారాల్లో అరుగుదలనిచ్చే ఆహారాలను అందించాలి అన్నారు. అరుగుదల నివ్వని జంక్ ఆహారాలను ఇవ్వకుండా నివాస గృహాల్లో తయారుచేసిన అరుగుదల ఆహారాలను పిల్లలకు అందించాలి అన్నారు. అదేవిధంగా పిల్లలకు సెల్ఫోన్లతోపాటు టీవీ కంప్యూటర్ వాటిపై దూరంగా ఉంచాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాలను అందించడం వల్ల పిల్లలు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని ఈ నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి సిబ్బంది సాగర మీనా, ఎం సంధ్య, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర ఆహారం, పిల్లల అభివృద్ధిపై అవగాహన



**ఆనందపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని కణమాం,పొదుగుపాలెం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల పోషణ, ఆరోగ్యకర జీవన విధానంపై తల్లిదండ్రులు మరియు గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చిన్నపిల్లల ఆరోగ్యకర అభివృద్ధికి సరైన ఆహారం కీలకమని తెలిపారు. పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వడం వల్ల ఊబకాయం, జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఇంట్లో తయారు చేసే పోషకాహార వంటకాలను పిల్లలకు అందించాలని సూచించారు. అధికంగా చెక్కర, నూనె, ఉప్పు కలిగిన ఆహార పదార్థాలను తరచుగా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. అందువల్ల సమతుల్య ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ ప్రాజెక్టు సీడీపీవో ఎం. శ్రీదేవి పాల్గొని, పోషణ పక్వాడ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే సెక్టార్ సూపర్వైజర్లు రత్నం, శిరీష , అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రాయోగిక శిక్షణ



**ఆనందపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం నేల్తేరు గ్రామంలోని కస్తూరిబా కళాశాల విద్యార్థినులకు సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్‌పై విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఔ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆహార పదార్థాల తయారీ ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని, యువత దీనిని వృత్తిగా ఎంచుకోవాలని సూచించారు. జి.సి.డి.ఓ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థినులు నైపుణ్యాధారిత శిక్షణలను వినియోగించుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ప్రోత్సహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి వీసీ సుధాకర్ , శణ్ముఖ్ , స్వరాజ్యలక్ష్మి అధికారు ల ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులను ఆనందపురం మండలంలోని వేములవలస జంక్షన్ వద్ద ఉన్న బాలాజీ స్వీట్స్ మరియు బేకరీకి తీసుకువెళ్లారు. అక్కడ నిపుణుల పర్యవేక్షణలో రొట్టెలు, కుకీస్, కేకులు, పఫ్‌లు వంటి వివిధ బేకరీ ఉత్పత్తుల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించారు. విద్యార్థినులు పదార్థాల ఎంపిక నుండి తయారీ వరకు ప్రతి దశను గమనించి ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారు. పరిశుభ్రత ప్రమాణాలు, నిల్వ విధానాలు, వ్యాపార నిర్వహణ వంటి అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, చిన్న స్థాయిలో ప్రారంభించి పెద్ద వ్యాపారంగా అభివృద్ధి చేసుకునే అవకాశాలు ఉన్నాయని అధికారులు వివరించారు.

# పెద్ద బొడ్డేపల్లిలో సామాజిక చైతన్య సమావేశం..బాల్య వివాహాలపై అవగాహన



**నర్సీపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం ప్రాజెక్టు,నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి, ఓ ఎల్ పురం, పెద్ద బొడ్డపల్లి,గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు బాల్య వివాహ యుక్త భారత్ 100 రోజుల కార్యక్రమాలు నిర్వచించారు. దీనిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో మొదటి విడత గాను, హిందూ ,ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలకు రెండో విడత గాను, గ్రామస్థాయిలో నాయకులకు మరియు సంబంధిత శాఖ సిబ్బందితో మూడువ విడత గాను 2025 నవంబర్ 27 నుండి 2026 మార్చి 8 వరకు 100 రోజులు కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని నర్సీపట్నం మండలం, చెట్టుపల్లి, ఓ ఎల్ పురం, పెద్ద బొడ్డపల్లి, గ్రామలలో సామాజిక చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రమణ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ సోషల్ మీడియా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ మరిన్ని వివరాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు కు బాల్యవివాహ నిరోధ ప్రతిజ్ఞ చేయించారు. సూపర్వైజర్, అప్పలనర్సా, డిసిపియు సోషల్ వర్కర్ ఏ. రూప , అంగన్వాడి కార్యకర్త పాల్గొన్నారు.

# కోలవానిపాలెంలో భూ బకాసురుల ఆగడాలు...!!

**- సామాన్యులకు దారేది, - పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం, - కలెక్టర్ కు వేడుకోలు**




**ఆనందపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని కోలవానిపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, సామాన్య రైతు తన సొంత పొలానికి వెళ్లకుండా అడ్డుకుంటున్న వైనంపై బాధితుడు జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేశాడు. కోలవానిపాలెం గ్రామానికి చెందిన అద్దూరి (లేట్ )నరసయ్య కుమారుడు అద్దూరి అప్పలనాయుడు తనకు జరుగుతున్న అన్యాయంపై విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. వార్త వివరాల్లోకి వెళ్తే: బాధితుడు అప్పలనాయుడు తెలిపిన వివరాల ప్రకారం ఆనందపురం మండలం కో లవానిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 70/16 లో తనకు వారసత్వంగా వచ్చిన 0.04 సెంట్ల భూమి ఉంది. ఈ భూమి తన స్వాధీనంలో ఉండి, సాగు చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే, ఈ పొలానికి వెళ్లడానికి సర్వే నంబరు 70/21 లో ఉన్న సుమారు విస్తీర్ణం 47సెంట్లు ప్రభుత్వ గొర్జ (ప్రభుత్వ భూమి) దారిగా ఉంది. కాగా, విశాఖ సిటీ కి చెందిన కొందరు వ్యక్తులు సదరు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి, అక్కడ గేటు మరియు రేకుల షెడ్డు వేశారని బాధితుడు ఆరోపించారు. దీనివల్ల తన పొలానికి వెళ్లే దారి పూర్తిగా మూసుకుపోయిందని, సాగు పనులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దారి సమస్యపై బాధితుడు గతంలోనే పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగారు. ఈ ఏడాది జనవరి 23న ఉప తహశీల్దారుకు, జనవరి 27న భీమునిపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి కి ఫిర్యాదు చేసినప్పటికీ, వారి నుంచి ఎటువంటి స్పందన లేదని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. చివరి ప్రయత్నంగా కలెక్టర్‌కు విన్నవిస్తూ.. ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్ 1905, సెక్షన్ 6, 7 ప్రకారం ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణలను తొలగించి, తన పొలానికి వెళ్లేందుకు దారి ఇప్పించాలని సవినయంగా ప్రార్థించారు. ఈ ఫిర్యాదుకు తోడుగా గతంలో అధికారులకు ఇచ్చిన అర్జీలు, పోస్టల్ అక్నాలెడ్జ్‌మెంట్ మరియు ఆర్‌టిఐ ద్వారా పొందిన ఎం డి ర్ పత్రాలను జతపరిచారు.

# ఎండ వేడికి బైక్ దగ్ధం



**చింతపల్లి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** మనంన్యూస్ తీవ్ర ఎండల కారణంగా నిలిపి ఉంచిన ఓ మోటార్ సైకిల్ అకస్మాత్తుగా మంటలు అంటుకుని దగ్ధమైన ఘటన శుక్రవారం చింతపల్లి లో చోటుచేసుకుంది. ఉదయం సుమారు 11 గంటల సమయంలో మెయిన్ రోడ్డులోని అటవీ శాఖ కార్యాలయం సమీపంలో ఈ ఘటన జరిగింది. నిలిపి ఉంచిన బైక్‌లో పెట్రోల్ ట్యాంక్ వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో అక్కడి ప్రజలు నీటితో ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అదుపులోకి రాలేదు. దీంతో కొద్దిసేపటికే బైక్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది. తీవ్ర ఎండల్లో వాహనాలను నేరుగా సూర్యరశ్మిలో నిలిపివేయకుండా నీడలో ఉంచడం, పెట్రోల్ లీకేజీలు వంటి సమస్యలు లేకుండా వాహన యజమానులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని తెలుస్తోంది. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తంగా వ్యవహరించి సంబంధిత సేవలకు సమాచారం ఇవ్వడం మంచిదని గమనించాలి.

# ఉపాధే. వారికి నీడ



**చింతపలి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** మనం న్యూస్ జాతరలు, తీర్థాల సందడిలో కనిపించని మరో వైపు పగలు మండే ఎండలోనూ, రాత్రిళ్లు చల్లని మంచులోనూ బతుకుబండిని లాగుతున్న కష్టజీవుల జీవనం కళ్లను చెమర్చిస్తోంది. చేతిలో రంగురంగుల బెలూన్ల కట్ట, భుజంపై చిన్నచిన్న వస్తువులతో జనసందోహంలో కలిసిపోతూ జీవనోపాధి కోసం కొనసాగుతున్న పోరాటం తలపై ఎండ తాపం, చుట్టూ దుమ్ము గాలులు... అయినా ఆగని అడుగులు. నీడ కోసం ఆగే చోటు లేకుండా, విశ్రాంతి అనే మాట లేకుండా సాగిపోతున్నది వారి దైనందిన జీవితం. ఎక్కడైనా కాసేపు నిలబడినా...

మళ్లీ జనాల్లోకి అడుగుపెట్టాల్సిందే. వారికి చెట్టు నీడలు, షెడ్లు దొరకవు... చేతిలో ఉన్న బెలూన్ల కట్టే తలపైకి కొద్దిపాటి ఆవరణగా మారుతోంది. పిల్లలకు ఆనందాన్ని పంచే ఆ బెలూన్లే... అమ్ముకునే వారికి ఎండనుంచి కాపాడే చిన్న గొడుగులుగా నిలుస్తున్నాయి. ఎండ వేడి, రాత్రి చలి రెండింటి మధ్యే సాగుతున్న ఈ జీవన పోరాటం... తీర్థాల వెలుగుల్లో కనిపించక పోయినా, దగ్గరగా చూసినవారిని మాత్రం లోలోపల కలచివేస్తోంది.

## సమస్య తెలిపితే సత్వర పరిష్కారానికి కృషి చేస్తా : పంచాయితీ పరిపాలన ప్రత్యేక అధికారి సుందర రావు



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ప్రజలకు అవసరాన్ని ఇచ్చే పలు పనుల కల్పనలు పరిష్కార దిశకు చేరువ కాకుండా ఉన్నట్లయితే అటువంటి సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని మండల విద్యాశాఖ అధికారి, కంద్రుం పంచాయతీ ప్రత్యేక పరిపాలన అధికారి శెట్టి సుందర్ రావు అన్నారు. శుక్రవారం పంచాయతీ కేంద్రంలోని ఆ పంచాయతీ పూర్వ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కిముడు హరి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ప్రత్యేక అధికారి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో గల గిరిజనుల నుంచి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తాగునీటి సమస్య ఉన్నట్లు పలు గ్రామాల గిరిజనులు తన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ప్రత్యేక అధికారి తాగునీటి ఎద్దడి లేకుండా త్వరలోనే నేటి సమస్య ఉన్న గ్రామాల్లో తాగునీటి వనరుల కల్పనకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఎండలు తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన చెప్పారు. అదేవిధంగా పిల్లలు గడ్డ వాగుల్లో వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అభివృద్ధి పరంగా ఎటువంటి సమస్యలు తలెత్తిన నేరుగా తనను సంప్రదించి విషయాన్ని తెలియపరచాలన్నారు. అనంతరం పంచాయతీ ప్రత్యేక అధికారిగా నియామికులైన విద్యాశాఖ అధికారి సుందర్ రావుకు ఆ పంచాయితీ పూర్వ సర్పంచ్ పాటు పంచాయితీ పూర్వ పాలకవర్గ సభ్యులు గిరిజనులు దుస్శాలుగా కప్పి ఘన సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఆనంద్ మండల ఉప అధ్యక్షులు, పంచాయతి కార్యదర్శి లెక్కల వాణి, మాజీ సర్పంచ్ కిల్లో ఆనంద్, వార్డ్ సభ్యులు పాంగి శోభన్ బాబు, పిసా కమిటీ ఉప అధ్యక్షులు తాంగుల పట్నాయక్, సొంగుల రామూర్తి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ తాంగుల కేశవరావు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

## గుంటసీమలో ఘనంగా బడి పిలుస్తోంది



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** నిరక్షరాస్యతను పారద్రోలుతూ అక్షరాస్యతను పెంపొందించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు ప్రవేశపెట్టిన "బడి పిలుస్తోంది" అనే కార్యక్రమాన్ని మండలంలోని గుంటసీమ గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రుద్రపతి ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది శుక్రవారం నిర్వహించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ నేపథ్యంలో పాఠశాల పరిధిలోని గల పలు పాఠశాలలను సమీక్షించి బడి ఈడు పిల్లలను ఉన్నత చదువుల తరగతుల్లో చేర్పించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ తరుణంలో ఆ పాఠశాల అధ్యాపక సిబ్బంది ప్రైమరీ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ఐదవ తరగతి విద్యార్థులతో పాటు అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో ఏడవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ బాలురు పాఠశాల గుంటసీమలోని చేర్పించడానికి గాను శ్రీకారం బాధ్యత చర్యలు తీసుకున్నారు. అలాగే ఆయా తరగతుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బడుల్లో చేర్పించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని గుంటసీమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రుద్రపతి సూచిస్తూ కోరారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు ప్రవేశపెట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించే దిశలో ఒక ప్రక్క ఉపాధ్యాయులు మరో ప్రక్క విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని హెచ్ఎం కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ సి ఆర్ పి కొల్లూరి నాగేంద్ర, పాఠశాల అధ్యాపక సిబ్బంది సోషల్ టీచర్ శెట్టి సోర్రు, .సైన్స్ టీచర్ హరిబారికి. భాస్కర్ రెడ్డి, యుటిఎఫ్ మండల నాయకులు రఘునాథ్.శెట్టి బాలకృష్ణ. వై. ఎస్. బోస్, పాఠశాల డిప్యూటీ వార్డెన్ కృష్ణంరాజు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని పాత విధానంలోనే కొనసాగించాలి

**- కూలీలకు సకాలంలో వేతనాలు,పనిముట్లు, సౌకర్యాలు కల్పించాలి:ఎమ్మెల్సీ డా. కుంభా రవిబాబు**



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతా రామ రాజు జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం గిరిజన ప్రాంతాల్లో కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మారుమూల గిరిజన గ్రామాల్లో సరైన ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కూలీలు హాజరు నమోదు చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాల్సిన నిబంధన కూలీలకు భారంగా మారిందని, నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఫోటోలు అప్లోడ్ కాకపోవడం వల్ల పనికి వచ్చినా హాజరు నమోదు కాకపోవడం జరుగుతోందని వివరించారు. దీంతో కూలీలు తమ వేతనాలు కోల్పోతామేమోనన్న ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత మధ్య ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేసి, పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల వాస్తవ పరిస్థితులను గుర్తించి, సాంకేతిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు, పని ప్రదేశాల్లో అవసరమైన పనిముట్లు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీల దినసరి వేతనాన్ని రూ.600కు పెంచాలని, మేట్లకు కూడా జీతాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు కోరారు.

## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న జగనన్న

**-డీలిమిటేషన్‌పై రాష్ట్ర హక్కుల కోసం పోరాటం : డబ్బీరు ప్రశాంతి పట్నాయక్**



**తగరపువలస, , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** మహిళా సాధికారత కోసం అపారంగా కృషి చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని భీమిలి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ప్రతి రంగంలో మహిళలు ముందుకు సాగాలని సంకల్పంతో పనిచేసిన నాయకుడు జగనన్న అని ఆమె సగర్వంగా చెప్పారు. ముఖ్యమైన మంత్రిత్వ శాఖల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు, ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు అవకాశాలు కల్పించడం వంటి నిర్ణయాలు మహిళల అభ్యున్నతికి దోహదపడ్డాయని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ బిల్లులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుందని ప్రశాంతి పట్నాయక్ వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించిన వైసీపీ, డీలిమిటేషన్ బిల్లుకు మాత్రం కొన్ని షరతులతో కూడిన మద్దతు ఇస్తోందని తెలిపారు. ఈ నిర్ణయాలపై ఆమె హర్షం వ్యక్తం చేస్తూ, మహిళల సాధికారతకు, రాష్ట్ర హక్కుల పరిరక్షణకు ఇది కీలకమైన అడుగుగా అభివర్ణించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి రాసిన లేఖలో డీలిమిటేషన్ ప్రక్రియపై తన ఆందోళనలు, సూచనలు స్పష్టంగా వివరించారని ఆమె చెప్పారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే ఈ రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని జగన్ హెచ్చరించినట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి ప్రకటన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీ సీట్లు 25 నుంచి 38కి పెరిగే అవకాశమున్నప్పటికీ, ఈ పెంపులో ప్రాంతీయ సమతుల్యత తప్పనిసరిగా ఉండాలని వైసీపీ ఎంపీలు పార్లమెంటులో గళమెత్తినట్లు చెప్పారు. ఏ ప్రాంతానికి అన్యాయం జరిగినా వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ఆత్మగౌరవం దెబ్బతినకుండా డీలిమిటేషన్ జరగాలని వైఎస్ జగన్ కోరుతున్నారని డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ తెలిపారు.

## మహిళల సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం



**దేవరాపల్లి , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** మండలంలో ఎం అలమండ గ్రామంలో మహిళల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. 112 కాల్స్, 1098 కాసు వాటి గురించి చెప్పడం జరిగింది అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ లో వచ్చే సమస్యలు, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు.

## ఉపాధి హామి కూలీలు చేత ఆదివారం పని చేయించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి



**దేవరాపల్లి , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఆదివారం కూలీలు చేత ఉపాధి హామి పని చేయించే నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహ రించు కోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేసారు,శుక్రవారం అయిన ప్రకటన విడుదల చేసారు ప్రభుత్వ ఇచ్చిన జాబ్ కార్డు ప్రకారం వారానికి ఆరు రోజులు మించి పని చేయించ రాదన్నారు,అంతకు మించి ఆదివారం పని చేయించే అదికారం ప్రభుత్వానికి లేదన్నారు కూలిలలు,కూలిలు పనిదినాలు పెంపు డబ్బులు గిట్టుబాటు,కావటం లెదని అదనంగా పని చేస్తున్నారని తెలిపారు కూలీలు ఏడు రోజులు పని చూపించి మేటిరియల్ చార్జీలు అదనంగా. కేంద్ర ప్రభుత్వం నుండి పోందడం కోసం కూటమి ప్రభుత్వ కూలీలు శ్రమను దోసెస్తుందని అన్నారు,

కూలీలు కష్టంతో పల్లెలు అబివృద్ధి అవుతున్నాయని తెలిపారు, మరోవైపు కూలీలు పనులు చేయకుండా డబ్బులు తినేస్తున్నారని నెపంతో కూలిలను చిన్న చూపు చూస్తున్నారని మంఢిపడ్డారు ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఏడు రోజులు పని చేయటం కష్టమన్నారు కూలిలతో పాటు ఉపాది హామి సిబ్బంది కూడా మాన సికంగా తీవ్ర వత్తిళ్ళుకు గురు అవుతున్నారని తెలిపారు ఫేస్ యాప్ విధానం అమలు సమ్మర్ ఎలవెన్సు మంచి నీళ్ల తట్ట.గునపాం టేంట్లు మేడికల్ కిట్లువంటి మౌలిక సదు పాయాలు తోల గించడం వంటి చర్యలు కూలిలు ఉసురు పోసుకుం టుందని తెలిపారు ఇప్పటికే జిల్లాలోని 10 వారాలు నుండి భకాయిలు చేల్లించ లెదని తెలిపారు,వెంటనే భకాయిలు చేల్లించాలని ఫేస్ యాఫ్ విదానం రద్దు చేయాలని ఆదివారం పని విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని లెదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చెపాట్టడం తో పాటు ఈనెల 20 వ తేదీన అమరావతి ఉపాధి హామీ కమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు,

## లక్ష్మీపురం పెద్ద చెరువులో బరితెగిస్తున్న మట్టి మాఫియా

## కాసులకు కక్కుర్తి పడుతున్న వీఆర్వో వీఆర్ఏ సచివాలయం సిబ్బంది






**చోడవరం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 17, చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీలో పెద్ద చెరువులో మట్టి తవ్వకాలు వీఆర్వో వీఆర్ఏ సచివాలయం సిబ్బందికి కాసులు పండిస్తున్నాయి. విశాఖ ఉమ్మడి జిల్లాల్లో అతిపెద్ద చెరువుగా సుమారు 650 ఎకరాల పైగా విస్తీర్ణం కలిగి, వేలాది ఎకరాల సాగుకు ఆయకట్టుగా నిలిచిన లక్ష్మీపురం పెద్ద చెరువు మినీ రిజర్వాయర్ గా నిలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ఈనెల 6న 'నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత' అనే నినాదంతో సుమారు 100 రోజుల ప్రణాళికతో లక్ష్మీపురం పెద్ద చెరువు అభివృద్ధి పనులను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇదే అదునుగా భావించిన రెవెన్యూ సచివాలయం అధికారులు మాఫియా తో చేతులు కలిపి రాత్రి, పగలు లేకుండా పక్క గ్రామాలకు మట్టి తరలిస్తూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతూ వేలాది రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు. గ్రామ పెద్దలకు తెలియకుండా లక్ష్మీపురం వీఆర్వో, వీఆర్ఏ సచివాలయం సిబ్బంది అండదండలతో మట్టి మాఫియా యదేచ్ఛగా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే తహసిల్దార్, రెవెన్యూ ఉన్నతాధికారులు, ఇరిగేషన్ అధికారులు తగిన చర్యలు చేపట్టి, మట్టి తవ్వకాలతో గ్రామ పంచాయితీకు, ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రాజ్యాంగ అధికరణ కు తూట్లు పొడుస్తున్న అధికార యంత్రాంగం

### తూ.. తూ...మాత్రంగా గ్రామసభలు,ఆర్.టి.ఐ.జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ



**దేవరాపల్లి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగంలోని 243(A) అధికరణము గ్రామ సభల గురించి చెబుతుందని , ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 1994 సెక్షన్ (6) గ్రామసభలను సూచిస్తుందని, G.O.M.S.No. 791 ప్రకారం గ్రామ సభలను పారదర్శకంగా జరిపించాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం గ్రామ సభల ద్వారానే సాధ్యమని, అటువంటి గ్రామసభల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ఆర్.టి.ఐ.జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ అన్నారు. ఈ ఏప్రిల్ నెలలో జరగవలసిన గ్రామ సభల షెడ్యూళ్లు విడుదల చేయకుండా ఒకే రోజు గ్రామంలో గ్రామసభలు జరిపించటం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రాజ్యాంగ బద్ధమైన గ్రామ సభలు సంవత్సరానికి నాలుగు సార్లు, ఏప్రిల్,జూలై,అక్టోబర్,జనవరి, నెలల్లో జరిపించాలని, జీవో ప్రకారం గ్రామసభలకు వారం రోజుల ముందే ఎంపీడీవో షెడ్యూల్ విడుదల చెయ్యాలని, షెడ్యూల్ విడుదల చేసిన తర్వాత గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో పోస్టర్ అతికించడం ద్వారా, టామ్ టామ్ వేయడం ద్వారా, ఇంకా వివిధ మార్గాలలో ప్రజలకు గ్రామసభల పై అవగాహన కల్పించి ప్రజలను గ్రామసభలో భాగస్వామ్యులను చేసి..గ్రామ సభలను విజయవంతంగా జరిపించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం దేనని అన్నారు.కానీ జిల్లా అధికార యంత్రాంగం గ్రామసభలను నిర్లక్ష్యంగా తీసుకోవడం విచారకరమని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ విడుదల చేయకపోవడం వలన గ్రామ కార్యదర్శులు ఒకేరోజున గ్రామసభలను తూ..తూ..మంత్రంగా జరిపించి ముగిస్తున్నారని, కొంతమంది గ్రామ కార్యదర్శులు గ్రామసభలను పారదర్శకంగా జరిపించాలనుకున్నా, షెడ్యూలు విడుదల చేయకపోవడం వలన గ్రామ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు, గ్రామ సభలకు సమాయత్నం కాలేకపోతున్నారని అన్నారు. గ్రామాల్లో జరిగే అన్ని గ్రామసభలకు మండలస్థాయి అధికారుల హాజరు కావాలని ఒకే సమయంలో గ్రామసభలు జరపటం వలన ఇది ఏ రకంగా సాధ్యపడుతుందో అర్థం కావడం లేదని అన్నారు. గ్రామ సభల పై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయక తప్పదని, అవసరం అనుకుంటే ప్రజల తరఫున ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా హైకోర్టులో దాఖలు చేస్తామని కె.వి. రమణ అన్నారు.

## దోమల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ముంచంగిపుట్టు , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** దోమల నివారణకు సంపూర్ణ ఆరోగ్యస్తుందని వైద్య సిబ్బంది సూచించారు. పంచంగి పుట్టు మండల వ్యప్తంగా దోమల నివారణ కార్యక్రమము మొదటి విడత ప్రారంభించారు. మండలంలోని లబ్బురు పీహెచ్సీ పరిదిలో వనుగుమ్మ లో మెదటి విడత మలేరియా స్ప్రేయింగ్ ప్రారంభించారు.ప్రతి ఇంటిలోపల దోమల మందు పిచికారికి చెముంచాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్ పురుషోత్తం. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో, ఎంపీటీసీ ఈడి, హెచ్ఎ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెల్లంకిలో బడి పిలుస్తోంది రా



**ఆనందపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి బడి పిలుస్తోంది రా, కార్య క్రమం ఈ నెల 17 నుంచి 23 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్లంకి ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి తమ పాఠశాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరినీ ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, అధిక ఫీజుల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, సౌకర్యాలు, ఉచిత విద్య ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థులను పాఠశాలకు రప్పించి చేర్పిస్తున్నారు. ముఖ్యంగా 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి కోసం బ్రిడ్జ్ కోర్సును పాఠశాలలో నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థుల చేరికలు పెరగడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతోందని ఉపాధ్యాయులు తెలిపారు.

# వెలుగు సిబ్బందికి సెల్ ఫోన్లు పంపిణీ

## - చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



**చోడవరం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** చోడవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పని చేస్తున్న వెలుగు సిబ్బందికి సుమారు 212 సెల్ ఫోన్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. చోడవరం ఎంపీపీ గాడి కాసమ్మ అధ్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చోడవరం మండలానికి గాని 61 సెల్ ఫోన్లు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగు సిబ్బంది విధుల్లో చురుకుదనానికి సాంకేతికతను వినియోగించుకునేందుకు సెల్ ఫోన్లు ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, వెలుగు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ని దర్శించికున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు కుటుంబ సభ్యులు

**అనకాపల్లి ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ని మాజీ మంత్రి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించారు.మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారి నెలపండుగ కొత్త అమావాస్య, జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# జీకేవీదిలో తరచూ ఇంధనం కొరత - పట్టించుకునే వారు లేక అవస్థ

- అధికారులపై తీవ్ర విమర్శలు - తీరేనా వాహనదారుల సమస్యలు..?

**గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** అంతర్రాష్ట్ర రహదారికి కీలక కేంద్రంగా ఉన్న జీకేవీధిలో ఇంధన కొరత సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులో తరచూ ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తరచూ ఈ బంకులో క్రయవిక్రయాలు నిలిచిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అదే సమయంలో మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పెట్రోల్ బంకుల్లో ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉండటం గమనార్హం. అంతర్రాష్ట్ర ప్రయాణాలకు ప్రధాన మార్గంగా ఉన్న జీకేవీధిలో ఈ తరహా పరిస్థితులు ఏర్పడటం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిర్వహణలో లోపాలు, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు పత్రికా ప్రకటనల ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సంబంధిత ప్రాజెక్ట్ అధికారి లేదా జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ప్రజలను మరింత నిరాశకు గురిచేస్తోంది. ఇది హాస్యాస్పద పరిస్థితిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోనే ఇలాంటి నిర్లక్ష్య పరిస్థితులు నెలకొంటే గ్రామీణ ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఇంధన సరఫరా నిలిపివేయడం సరైంది కాదని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, జీకేవీధిలో నిరంతర ఇంధన సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాతాజీ ద్వాదశ జ్యోతిర్లింగాలు పాదయాత్ర



**భీమునిపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** భారతదేశంలో గల ద్వాదశి జ్యోతిర్లింగాలు దర్శనం నిమిత్తం పాదయాత్ర చేస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన సుమన్ పురి మాతాజీ కి శుక్రవారం భోగాపురం లో రామ భక్తులు తెల్లవారు జామున స్వాగతం పలికారు. ద్వాదశి జ్యోతిర్లింగాలు దర్శనం నిమిత్తం మాతాజీ గత రెండు సంవత్సరాల నుండి పాదయాత్ర సేస్తూ ఇప్పటికే పది జ్యోతిర్లింగాలు దర్శనం పూర్తి చేసుకుని సుమారు 2000 కిలోమీటర్లు పాదయాత్ర చేసారు. మిగిలిన రెండు జ్యోతిర్లింగాలు అనగా శ్రీశైలం, రామేశ్వరం దర్శన నిమిత్తం మిగిలిన 1800 కిలోమీటర్లు పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు విజయనగరం జిల్లా భోగాపురం విచ్చేసిన మాతాజీ కి విశాఖపట్నం జిల్లా గ్రామ వికాస్ సమితి అధ్యక్షులు గాడు వెంకటప్పడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ మాతాజీ తో పాటు పాదయాత్ర చేస్తూ భోగాపురం నుండి తగరపువలస యోగా సెంటర్ వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం మహానగర్ కార్యవాహ తమ్మిన నర్సింగ్ రావు, విశ్వ హిందూ పరిషత్ మహానగర్ కార్యదర్శి గాడు వెంకటనారాయణ, లక్ష్మీపురం అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతి నాయుడు, గాడు వెంకటరావు, ఎస్.వెంకట్రావు మరియు రామభక్తులు పాల్గొన్నారు.

# రాములు పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు వితరణ!




**ముంచంగి పుట్టు , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్ట మండలంలోని రాములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిల్లలకు అవసరమైన స్టేషనరీని ( రాత పుస్తకాలు) అందజేశారు.అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా పరీక్షల నిర్వహణ విభాగం అసిస్టెంట్ కమీషనర్ రాచర్ల శశికుమార్ ఈ పుస్తకాలను తన విరాళంగా అందజేశారు.శుక్రవారం స్థానిక ప్రధానోపాధ్యాయులు పల్లుల లింగన్న భోజన విరామం సమయంలో విద్యార్థులకు ఈ బుక్స్ ను పంపిణీ చేశారు.పేద పిల్లలు పట్ల ఎసి సేవలను పాఠశాల కమిటీ కొనియాడింది.ఈ నోట్సుల ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక హెచ్.ఎం సూచించారు.సహోపాధ్యాయులు వెంకట్ , కనకరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద అచ్చర్ల లో 50 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**కశింకోట, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో శుక్రవారం అచ్చెర్ల గ్రామంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అనకాపల్లి మాజీ శాసన సభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , ఆదేశాలతో అనకాపల్లి జనసేన ఇంచార్జి బీమరాశెట్టి రాంకీ కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం మరింత సమర్థవంతంగా అమలు అవుతోంది.

# చందనోత్సవం టికెట్ల విక్రయాల్లో గందరగోళం...!!

## - సామాన్యులకు అందని దైవ దర్శనం, - ఈవో కార్యాలయం వద్ద భక్తుల ఆందోళన



**సింహాచలం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** సింహాచల పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగే వార్షిక చందనోత్సవ వేడుకల టికెట్ల విక్రయ ప్రక్రియలో భారీ గందరగోళం నెలకొంది. అధికారుల సమన్వయ లోపం, అస్తవ్యస్త నిర్ణయాల వల్ల సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దైవ దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు టికెట్ల కోసం అల్లాడుతున్నారు. చందనోత్సవం టికెట్లను నిర్ణీత బ్యాంక్ శాఖల్లో విక్రయిస్తామని అధికారులు ప్రకటించడంతో, వేలాది మంది భక్తులు ఉదయం నుంచే బ్యాంకుల వద్ద బారులు తీరారు. అయితే, తీరా అక్కడికి వెళ్ళిన భక్తులకు టికెట్లు లేవనే సమాధానం ఎదురవుతోంది. దీంతో విజయనగరం, శ్రీకాకుళం మరియు ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఆన్‌లైన్ ద్వారా టికెట్ల విక్రయాలను శుక్రవారం రోజుతో నిలిపివేస్తున్నట్లు దేవస్థానం ప్రకటించడం భక్తులకు పుండు మీద కారం చల్లినట్లయింది. సాంకేతిక కారణాలో లేక కోటా ముగిసిందో స్పష్టత ఇవ్వకుండానే విక్రయాలు ఆపివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు చెప్పిన ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు ఏమాత్రం పొంతన లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లేదని, కేవలం పలుకుబడి ఉన్నవారికే టికెట్లు అందుతున్నాయని ఆరోపిస్తూ భక్తులు సింహాచలం దేవస్థానం ఈవో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. "వందల కిలోమీటర్ల నుంచి దర్శనం కోసం వస్తే, కనీసం టికెట్లు కొనుక్కునే అవకాశం కూడా ఇవ్వరా?" అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా చందనోత్సవం సమయంలో ఇటువంటి గందరగోళం సాధారణంగా మారుతోందని స్థానికులు మండిపడుతున్నారు. పక్కా ప్రణాళిక లేకుండా టికెట్లు విడుదల చేయడం వల్ల బ్లాక్ మార్కెట్ దారులకు వరంగా మారుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా టికెట్ల విక్రయాలను క్రమబద్ధీకరించాలని భక్తులు కోరుతున్నారు.

# బీసీల గళం పోస్టర్ ఆవిష్కరణ..26న చలో అనంతపురం




**విశాఖపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో బీసీ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్లు, రాష్ట్ర, జిల్లా బిసి సాధికార విభాగ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. బీసీ సెల్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పలువురు బిసి నేతలు పాల్గొన్నారు. బీసీల సాధికారతకు వైయస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైయస్సార్సీపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శిష్టకరణ కుల పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ విభాగ కమిటీ అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి, విశాఖ జిల్లా శిష్టకరణ విభాగ కమిటీ అధ్యక్షులు మానాపురం శ్రీనివాస్ పట్నాయక్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం బీసీ హక్కుల సాధన కోసం ఈ నెల 26న అనంతపురంలో నిర్వహించే బీసీ గలం సమావేశం పోస్టర్ను నేతలు ఆవిష్కరించారు.

# చిన్నశ్రీను ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన నాయకులు


**భీమునిపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన నాయకులు భీమిలి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రచార కమిటీ సెక్రటరీగా నియమితులైన జీరు వెంకటరెడ్డి, 2వ వార్డు అధ్యక్షులు చిల్లా భాస్కర్ రెడ్డి, 1వ వార్డు అధ్యక్షులు జగ్గుపిల్లి ప్రసాద్ లు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నశ్రీను మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో బాధ్యతలు స్వీకరించినందుకు వారికి అభినందనలు తెలియచేస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, మంగరాజు, వెంపడ రమణ, వెంకటేష్, నమ్మి లక్ష్మణ్, ఎల్లయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని భద్రతా అవగాహన యాత్ర కి దివిస్ చేయూత

**భీమునిపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** చిప్పాడ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం జాతీయ అగ్నిమాపక సేవ వారోత్సవాల సందర్భంగా శనివారం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న అవేర్నెస్ ర్యాలీ కి కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.జగదీష్ సుమారు రూ.5.15 లక్షల విలువగల 1000 టీ షర్ట్ లు మరియు 1000 టోపీలు అందచేశారు. ఈ మెటీరియల్ ను అసిస్టెంట్ డైరెక్టర్ ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్, విజయవాడ జి. శ్రీనివాసులు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ విశాఖపట్నం డి.నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా విశాఖపట్నం ఫైర్ ఆఫీసులో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ వాక్ కి వివిధ పరిశ్రమల నుంచి హాజరవుతున్న సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కంపెనీ ఫైర్ అండ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భద్రతపరంగా నిర్వహించే కార్యక్రమాలకి దివిస్ యాజమాన్యం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ప్రమాదాల భద్రత, ప్రజలకు అత్యవసర చికిత్సా విధానాలపై అవగాహన కల్పించడం మరియు అగ్నిమాపక సిబ్బంది పాత్రను తెలియజేయడం కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు



# అయ్యన్న దృష్టికి ముంచంగిపుట్టు మండల సమస్యలు



**ముంచింగి పుట్టు , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి మండల సమస్యలను మండల టిడిపి పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తీసుకువెళ్లారు. అరకు నియోజకవర్గం అరకువేలి మండలం, ఎండపల్లి వలస లో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శాంతమ్మ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా అరకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని, అరకు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర ని మర్యాదపూర్వకంగా కలిసిన ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య మండల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

# ఎన్ ఏడి వృద్ధురాలు అదృశ్యంపై ఫిర్యాదు

**ఎన్ ఏడి , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** వృద్ధురాలు అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఎయిర్ పోర్ట్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్రాంత ఉద్యోగి పిప్పళ్ల కృష్ణారావు (63) కుటుంబ సభ్యులు లతో జీవీఎంసీ 90 అవార్డు బుచ్చిరాజుపాలెం ఏపీఎస్ఈబీ కాలనీ సాయి నివాస్ నివసిస్తున్నారు. ఏప్రిల్ 15 వ తేదీన సాయంత్రం 7 నుండి 7:30 గంటల మధ్య కృష్ణారావు భార్య పిప్పళ్ల వెంకట సుబ్బలక్ష్మి (60) ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లారు. రాత్రి అయినా ఆమె తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు బంధువులు స్నేహితులు ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వృద్ధురాలు అదృశ్యమైనట్లు ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఐ శంకర నారాయణ నేతృత్వంలో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వృద్ధురాలి సమాచారం తెలిసిన వారు 9491906466 నెంబర్ కు గానీ లేదా ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో గానీ సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# పోలీస్ శాఖాపరమైన,ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి ప్రాధాన్యత



- పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

**పార్వతీపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కరిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న పోలీస్ సిబ్బందికి శాఖపరమైన ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది. శాఖాపరమైన,ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి తమ వ్యక్తిగత, శాఖా,ఆరోగ్యపరమైన సమస్యలు విన్నవించుకోగా, జిల్లా ఎస్పీ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీ సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలను తెలుసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది అనారోగ్యపరమైన సమస్యలు, బదిలీలు కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంధ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**భీమునిపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** సాగర్ నగర్ లోని అంధ బాలికల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఆయన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. రుచి, నాణ్యత చాలా బాగుందని మెచ్చుకున్నారు. పాఠశాలలో భోజనం, పరిశుభ్రత సహా బోధన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఎంతో అనుభవమున్న సంగీత విద్వాంసులకు ధీటుగా చిన్నారులు లాస్య, మధుర్రశీ, శ్వేత, సాయిలక్ష్మి ఆలపించిన రామదాసు కీర్తన "పలుకే బంగారమాయేనా.." గీతాలాపనకు అబ్బురపడిన గంటా, వారి పాటలు వినడానికి ప్రత్యేకంగా ఒక రోజు వస్తానని చెప్పారు. భోజనం వేళ ప్రార్థన.. కంచాలు, పాత్రలు శుభ్రంగా ఉంచుకోవడం.. స్పర్శ ద్వారా సహచరులను గుర్తించడం.. విద్యార్థినుల క్రమశిక్షణ చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఒకటో తరగతి నుంచి ఈ పాఠశాలలో చదివి, డీఎస్సీలో ఇదే పాఠశాలకు టీచర్ గా ఎంపికైన విద్యార్థిని మంగమ్మను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ.. తన కుమార్తెను కూడా ఇదే పాఠశాలలో చదివిస్తున్న పూర్వ విద్యార్థిని రమణమ్మ స్ఫూర్తిమంతమైన ప్రస్థానాన్ని మెచ్చుకున్నారు. అంధుల ప్రపంచ క్రికెట్ కప్ ను గెలుచుకున్న భారత జట్టులో సభ్యురాలైన పాఠశాల విద్యార్థిని కరుణకుమారి విశాఖకే కాకుండా రాష్ట్రానికి గర్వకారణమన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో పాఠశాలలో నిర్మించిన డార్మెటరీ, టాయ్ లెట్లు, దివీస్ చేపట్టిన అభివృద్ధి పనులను.. అలాగే డిస్పెన్సరీని పరిశీలించారు. విద్యార్థినులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్న క్రికెట్, షాట్ పుట్ క్రీడల శిక్షణకు ప్రాధాన్యమిస్తున్నామని ప్రిన్సిపాల్ విజయ తెలిపారు. మ్యూజిక్ టీచర్ ఉంటే మరింత మెరుగ్గా సంగీత సాధన చేయగలుగుతారని ఆమె చెప్పారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపించరన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 2027లో వారణాసి ప్రభంజనం తప్పదు..

# 2029లో సీఎంగా జగన్ రాక ఆగదు





- జగనన్న పాటకు వైసిపి శ్రేణులతో నృత్యం చేసిన వాసుపల్లి...
- అమ్మవారి ఆశీస్సులతో ఈ పండుగను అధికారికంగా నేనే నిర్వహిస్తా!
- వాడబలిజల దుర్గాలమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం , ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** సూపర్ స్టార్ మహేష్ బాబు వారణాసి చిత్రం 2027లో ప్రభంజనం మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో రానున్న 2029 ఎన్నికల్లో దుర్గాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.ఆ విధంగా జరిగితే ఇక్కడ పండుగ జాతరను తానే అధికారికంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తానని వాసుపల్లి గణేష్ కుమార్ బహిరంగంగా వెల్లడించారు. 34వార్డు కొబ్బరి తోట వాడబలిజి (మత్స్యకార) ల ఆధ్వర్యంలో జరిగిన దుర్గాలమ్మ జాతర మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైసిపి పూర్వ వైభవం తీసుకురావడంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని చెప్పారు. మత్స్యకారుల (వాడబలిజ)ల శ్రీ దుర్గాలమ్మ జాతర మహోత్సవానికి రూ. 50,000 విరాళం అందజేసిన వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు హాజరయ్యారు. నూతన ఉత్సాహంతో జాతరలో అధినేత జగన్మోహన్ రెడ్డి చిత్రపటం పట్టుకుని స్టేజిపై నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఉండాలని ఆకాంక్షించారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, కష్టసుఖాల్లోనే కాకుండా ప్రతి పండుగలో తాను భాగస్వామ్యం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకార నాయకులు వాసుపల్లి ధనరాజు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 34వ వార్డు మాజీ కార్పొరేటర్ తోట పద్మావతి, దక్షిణ నియోజకవర్గ వైసిపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు

# వాటర్ పాజిటివ్ ఆంధ్ర" పేరుతో ప్రత్యేక డ్రైవ్

**- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి.**

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి: వీసం ప్రసాద్**

**అరకులోయ, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ టి . నిశాంతి ఆదేశాల మేరకు 18-ఏప్రిల్-2026 (శనివారం) నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నాము. ఈసారి "వాటర్ పాజిటివ్ ఆంధ్ర" అనే ముఖ్యమైన ఇతివృత్తంతో నిర్వహించబడుతుందని వారి తెలిపారు.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులకు ఆదేశాలు జారీ చేయడమైనదనీ, వర్షపు నీటి సంరక్షణ: వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టడం పాత వాటిని పునరుద్ధరించడం..జల వనరుల పరిరక్షణ.. చెరువులు కుంటలను శుభ్రపరచడం, వాటిని కాపాడటం.గ్రే వాటర్ నిర్వహణ: సోక్ పిట్స్ డ్రైనేజీ వ్యవస్థలను విస్తరించడం..నీటి పునర్వినియోగం శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించుకునేలా ప్రోత్సహించడం..అవగాహన కల్పించడం: నీటి సంరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం.